క్లుప్తంగా

నేడు బెంచ్‌ప్రెస్ పోటీలు

ఖమ్మం స్పోర్ట్స్: జిల్లా పవర్‌లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని అంబేడ్కర్ భవన్‌లో జిల్లాస్థాయి బెంచ్‌ప్రెస్ పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ పోటీలకు జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి క్రీడాకారులు హాజరుకానున్నారు. ఒక్క రోజుకు పరిమితంగా జరుగుతున్న పోటీల్లో జూనియర్, సీనియర్ విభాగాల్లో వివిధ బరువు కేటగిరిల్లో జరుపనున్నారు.

వ్యాక్సినేషన్ పరిశీలన

నేలకొండపల్లి: మండలంలోని టీకాల కార్యక్రమాన్ని వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ ప్రమీల పరిశీలించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, రికార్డులను పరిశీలించారు. టీకాల కార్యక్రమంపై వివరాలు సేకరించారు. అనంతరం నేలకొండపల్లి ఎస్సీ కాలనీలో నిర్వహిస్తున్న టీకా కార్యక్రమం పరిశీలించారు. టీకాల గురించి అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది పనితీరును ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి డాక్టర్ నాగమణి, సీహెచ్‌ఓ దుర్గా, ఏఎన్‌ఎం నాగమణి, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ..



రంగారావును పరామర్శిస్తున్న ఎంపీ రవిచంద్ర

ఖమ్మంమయూరిసెంటర్: మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శి శెట్టి రంగారావు సోదరుడు సుధాకర్ ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర శనివారం పరామర్శించారు. పరామర్శించిన వారిలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, జిల్లా అధ్యక్షులు పారా నాగేశ్వరరావు, సీనియర్ జర్నలిస్ట్ ఆకుతోట ఆదినారాయణ పాల్గొన్నారు.

అల్పాహారం పంపిణీ ప్రారంభం

రఘునాథపాలెం: మండలంలోని కోయచలక ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు అల్పాహార పంపిణీ కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. దాతలు వంకాయలపాటి రంగయ్య మెమోరియల్ ట్రస్ట్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో అల్పాహారం అందించడం కోసం రూ.20 వేలను పాఠశాలకు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాధంశెట్టి హరిప్రసాద్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఖమ్మంవ్యవసాయం: ఖమ్మం నగరంలోని టౌన్-5 రామాలయం సబ్‌స్టేషన్ పరిధిలో నిర్వహణ పనుల కారణంగా ఆదివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఆపరేషన్స్ ఏఈ ప్రభాకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కస్బాబజార్, షాదీఖానా ఏరియా, పాత మున్సిపల్ కార్యాలయం ప్రాంతం, ఖిలా, శుక్రవారపు పేట, బ్రాహ్మణ బజార్, రిక్కా బజార్, చర్చి కాంపౌండ్ ఏరియా తదితర ప్రాంతాల్లో సరఫరాకు అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని ఏఈ కోరారు.

నగరంలో సినిమాలు

తిరుమల	సలార్
వినోద	హాయ్‌నాన్న
సాయిరాం	డెవిల్
ఆదిత్య	యానిమల్
శ్రీనివాస	బబుల్‌గమ్

- ఖమ్మం గాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	26	బచ్చలికూర	3
వంకాయ	26		20
బెండకాయ	56	పాలకూర	3
పచ్చిమిర్చి	44		20
కాకర	76	చుక్కకూర	3
బీర	56		20
దొండ	30	తోటకూర	2
పొట్లకాయ	40		10
నాటు చిక్కుడు	120	గోంగూర	2
గోరుచిక్కుడు	56		10
క్యాబేజీ	20	మెంతికూర	3
క్యాలీఫ్లవర్	30		20
ఆలుగడ్డ	30	కొత్తిమీర	1
చామగడ్డ	56		30
క్యారెట్	56	పుదీన	1
క్యాప్సికం	76		20

-ఖమ్మం వ్యవసాయం

ముగిసిన ప్రజాపాలన

- వెల్లువెత్తిన దరఖాస్తులు
- ఆన్‌లైన్ నమోదు ప్రారంభం

ఖమ్మంమయూరిసెంటర్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన గ్రామసభలు శనివారంతో ముగిశాయి. ఈ మేరకు ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అభయహస్తం పథకాల కోసం 81,211 దరఖాస్తులు వచ్చాయి. దరఖాస్తుల స్వీకరణ గడువు ముగియడంతో దరఖాస్తులు చేసుకునేందుకు ప్రజలు కేఎంసీ కార్యాలయానికి పోటెత్తారు. చివరి రోజు శనివారం 11,247 దరఖాస్తులు వచ్చాయి. ఇక అభయహస్తం దరఖాస్తులతో పాటు కొత్త రేషన్‌కార్డుల కోసం ప్రజలు దరఖాస్తులు చేసుకున్నారు. సభలు ముగిసిన డివిజన్‌లలో దరఖాస్తులు చేసుకోలేకపోయిన వారు కేఎంసీ కార్యాలయంకు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. దీంతో అధికారులు కార్యాలయ ఆవరణలో, కార్యాలయం లోపల కౌంటర్లు ఏర్పాటు చేశారు. దీంతో కేఎంసీ కిటకిటలాడింది.

తిరుమలాయపాలెం: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రజాపాలన కార్యక్రమం దరఖాస్తుల స్వీకరణ ద్వారా సంక్షేమ పథకాలు అమలవుతాయని ఎంపీపీ మంగీలాల్ అన్నారు. మండలంలోని బచ్చోడు, బచ్చోడుతండా గ్రామాల్లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ... మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ప్రజాపాలన కార్యాక్రమం విజయవంతం అయ్యిందని, అధికార యంత్రాంగ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దరఖాస్తులు స్వీకరించారని తెలిపారు. ఇంకా దరఖాస్తు చేసుకోలేని వారి కోసం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ శంకర్, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్, ఎంపీటీసీ పాప నాయక్, నాయకులు గుగులోత్ సురేష్ నాయక్, కిషన్ నాయక్, దేవేందర్ నాయక్, వీరన్న నాయక్, కార్యదర్శి ప్రసన్న కుమార్ పాల్గొన్నారు.



ఖమ్మంమయూరిసెంటర్: కేఎంసీ కార్యాలయంలో దరఖాస్తులు ఇస్తున్న ప్రజలు



రఘునాథపాలెం: పాపటపల్లిలో దరఖాస్తు స్వీకరిస్తున్న అధికారులు



తిరుమలాయపాలెం: బచ్చోడుతండాలో..

రఘునాథపాలెం: మండలంలోని పావటపల్లి, వేపకుంట్ల గ్రామాల్లో ఉదయం, పురానితండా, రజబ్ అలీ నగర్లో ప్రజాపాలన సభలు నిర్వహించి ప్రజల వద్ద మంచి దరఖాస్తులు స్వీకరించారు. తహసీల్దార్ లూథర్ విల్సన్, ఎంపీడీఓ ఆర్. రామకృష్ణ, ఎంపీఓ శ్రీనివాసరెడ్డి టీమ్ లీడర్లుగా మూడు బృందాలను ఏర్పాటు చేశారు. సీఐ శ్రీధర్, ఎస్సై కొండలరావు ఆధ్వర్యంలో సభల వద్ద బందోబస్తు నిర్వహించారు. మండలంలో 40 గ్రామ పంచాయతీల్లో 21,800 దరఖాస్తులు స్వీకరించినట్టు అధికారులు తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను ఆన్‌లైన్ చేయడం జరుగుతుందన్నారు.

దరఖాస్తుల ఆన్‌లైన్..

ఖమ్మంమయూరిసెంటర్: ప్రజాపాలన గ్రామసభలో దరఖాస్తుల స్వీకరణ శనివారం ముగియటంతో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు అధికార యంత్రాంగం చర్యలు చేపట్టింది. కేఎంసీ పరిధిలో ప్రజాపాలన సభల్లో స్వీకరించిన దరఖాస్తుల వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసే ప్రక్రియను శనివారం ప్రారంభించారు. 80 మంది కంప్యూటర్ ఆపరేటర్లతో ఈ ప్రక్రియను చేపట్టారు. ఈ నెల 17 వరకు ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని ప్రభుత్వం ఆదేశించగా.. అందుకు అనుగుణంగా అధికారులు ఏర్పాట్లు చేశారు. ఇక తొలి రోజు సర్వర్‌లో సాంకేతిక సమస్యలతో దరఖాస్తుల అప్‌లోడ్‌లో అంతరాయం ఏర్పడింది. ఇక ప్రభుత్వం ఇచ్చిన గడువులోపే దరఖాస్తులన్నీ సక్రమంగా అప్‌లోడ్ చేసేందుకు చర్యలు చేపట్టారు.

కామేపల్లి: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజాపాలన దరఖాస్తులను ఆన్‌లైన్ ప్రక్రియ శనివారం చేపట్టారు. 24 గ్రామ పంచాయతీల్లో అభయహస్తం పథకాలకు 15,140, ఇతర దరఖాస్తులు 1,880 అందినట్లు ఎంపీడీఓ విజయ భాస్కరరెడ్డి తెలిపారు.

నేలకొండపల్లి: మండలంలోని ప్రజాపాలన గ్రామ సభల ద్వారా అందిన దరఖాస్తులను మండల అధికార యంత్రాంగం ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను ప్రారంభించారు. మండలంలోని 32 గ్రామ పంచాయతీల నుంచి దాదాపు 22 వేల దరఖాస్తులు అందాయి. వాటిని డేటా ఎంట్రీ ఆపరేటర్లకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి నమోదు ప్రక్రియను చేపట్టారు. మండల పరిషత్ కార్యాలయం, ఐకేపీ కార్యాలయంలో మొత్తం 32 మంది కంప్యూటర్ ఆపరేటర్లతో ఎంట్రీ చేయిస్తున్నారు. నమోదు పక్రియ ను మండల స్పెషల్ ఆఫీసర్, ఉద్యానవన శాఖ జిల్లా అధికారి రమణ, ఎంపీడీఓ కె.జమలారెడ్డి లు పర్యవేక్షణ చేపట్టారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ మాట్లాడారు... ఈనెల 12 లోపు డేటా ఎంట్రీ పనులను నూరు శాతం పూర్తి చేయిస్తామన్నారు. ఎలాంటి తప్పిదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు.



ఖమ్మంమయూరిసెంటర్: కేఎంసీ కార్యాలయంలో దరఖాస్తులను ఆన్‌లైన్ చేస్తున్న సిబ్బంది



కామేపల్లి: ఎంపీడీఓ కార్యాలయంలో..



నేలకొండపల్లిలో..

రిటైర్డు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



అభివాదం చేస్తున్న సంఘం నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం: రిటైర్డు రైల్వే ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఆల్ ఇండియా రిటైర్డు రైల్వేమెన్స్ ఫెడరేషన్ సికింద్రాబాద్ జోనల్ అధ్యక్షుడు పి.యుగంధర్ డిమాండ్ చేశారు. శనివారం ఖమ్మం ఉర్దూఘర్ షాదీఖానాలో ఏర్పాటు చేసిన ఖమ్మం శాఖ జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తమ యూనియన్ ద్వారా అనేక సమస్యలు పరిష్కారానికి కృషి చేశామన్నారు. అనంతరం రైల్వే రిటైర్డు ఉద్యోగులు పలువురిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జోనల్ అధ్యక్షుడు జీఎస్ బాబురావు, ఖాజీపేట బ్రాంచ్ ప్రెసిడెంట్ కె.సంగమయ్య, దోర్నకల్ అధ్యక్షుడు రజలి, కార్యదర్శి ఝల్లేశ్, ట్రెజరర్ ఎండి.ఇబ్రాహిం, సౌత్ సెంట్రల్ రైల్వే పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఖమ్మం శాఖ అధ్యక్షుడు డీటీ గోపాలచార్యులు, కార్యదర్శి ఆర్.వెంకటేశ్వరావు, కోశాధికారి కోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరాలూ ప్రజా ఉద్యమాలే



మందులు అందజేస్తున్న వైద్యులు, నాయకులు

ఖమ్మంమయూరిసెంటర్: ప్రతీ నెలా క్రమం తప్పకుండా గత ఆరు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఉచితవైద్య శిబిరాల నిర్వహణ కూడా ప్రజా ఉద్యమాలు లాంటివని మన్నేపల్లి సంజయ్ అన్నారు. శనివారం స్థానిక మంచికంటి భవన్‌లో సీపీఎం టూటౌన్ కమిటీ, బోడెపూడి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో బీపీ, షుగర్, ఫిట్స్ మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శిబిరంలో మరిన్ని వైద్య సేవలు అందించేందుకు ప్రయత్నాలు చేయాలని, ఈ ఉచిత క్యాంపు నిర్వహణకు తమ సంస్థల నుంచి సహకారం అందిస్తామని సంజయ్ హామీ ఇచ్చారు. ఈ మేరకు ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై విక్రమ్, వైద్యులు సి భారవి, పి.సుబ్బారావు , జెట్ల రంగారావు, నాయకులు శ్రీనివాసరావు, బోడపట్ల సుదర్శన్, శివ నారాయణ, రామారావు, వాసు, అఫ్జల్, వాసిరెడ్డి వీరభద్రం , అరుణా, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ సర్వీసును పునరుద్ధరించాలి

రఘునాథపాలెం: మండలంలోని ఎన్వీ బంజరకు ఆర్టీసీ సర్వీస్‌ను పునరుద్ధరించాలని కోరుతూ గ్రామస్తులు శనివారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిశారు. విద్యార్థులకు, ఖమ్మంలో పనులపై రాకపోకలు సాగించాలంటే, ప్రభుత్వం కల్పించిన మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాం పొందాలన్న తమకు బస్సు సర్వీసులు కొనసాగించాలని వారు వేడుకున్నారు. మంత్రిని కలిసిన వారిలో జర్పుల చిన్న, వీరన్న, జ్యోతి, లక్కు, నాగేశ్వరరావు, బావుసింగ్, హిరాలాల్, రవీందర్‌తదితరులు పాల్గొన్నారు .

బీజేపీ ప్రధాన కార్యదర్శిని కలిసిన స్వర్ణకుమారి

ఖమ్మం లీగల్: ఖమ్మంకు చెందిన సీనియర్ న్యాయవాది చిలుకూరు స్వర్ణకుమారి శనివారం ఢిల్లీలో బీజేపీ ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి బిఎల్ సంతోష్‌ను కలిశారు. జిల్లాలో పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలను వివరిస్తూ వినతి పత్రాన్ని అందించారు.

అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్

రఘునాథపాలెం: డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ విగ్రహ నిర్మాణానికి శనివారం మండలంలోని ఈర్లపుడిలో సర్పంచ్ దేవసింగ్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జర్పుల బసవయ్య, దారావత్ మంగా, దారావత్ సంధ్య, కేలోత్ రాములయ్య, వార్డు సభ్యులు కురువెళ్ల వెంకయ్య, కురువెళ్ల వెంకట్రావు, పాపయ్య, రామారావు, శ్రీను, రమేష్, భద్రు, జయరాజు, సురేష్, కిరణ్, అబ్రహం, సంసోను, రాజారావు, దేవయ్య, ప్రవీణ్ పాల్గొన్నారు.

ఖమ్మం కవులకు పురస్కారాలు

ఖమ్మంగాంధీచౌక్: ఏపీలోని రాజమండ్రిలో జరుగుతున్న ప్రపంచ తెలుగు మహాసభల్లో ఖమ్మం కవులకు గర్తింపు లభించింది. రాజమండ్రిలో గజల్ శ్రీనివాస్ నేతృత్వాన ఆంధ్ర సారస్వత పరిషత్, చైతన్య విద్యాసంస్థల సంయుక్త ఆధ్వర్యంలో మహాసభలు జరుగుతున్నాయి. ఇందులో శనివారం నిర్వహించిన కవి సమ్మేళనంలో ఖమ్మం నగరంతో పాటు జిల్లాకు చెందిన కట్టెకోల చిన నర్సయ్య, లెనిన్ శ్రీనివాస్, వెంకటరమణ, ప్రతాప్, కొత్తపల్లి శ్రీకృష్ణారావు, గోపిశెట్టి వెంకటేశ్వరరావు, జయవాసు, ఎం.గోవిందు, శోభనాద్రి, వీరభద్రం, వల్లా కృష్ణమూర్తి, ఆంజనేయులు, మేళ్లచెరువు బాబు, కోటగిరి వెంకటనర్సయ్య, రాజేందర్ బాబు కవితలు వినిపించగా పురస్కారాలు దక్కాయి.

ఐఎన్‌టీఎస్‌ఓ ఫలితాల్లో శ్రీచైతన్య సత్తా



విద్యార్థులతో యాజమాన్యం

ఖమ్మం సహకారనగర్: ఇటీవల వెలువడిన ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్(ఐఎన్‌టీఎస్‌ఓ) ఫలితాల్లో మమత రోడ్డులోని శ్రీ చైతన్య ఇంటర్నేషనల్ ఒలంపియాడ్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చారని చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్యలు తెలిపారు. శనివారం ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఐఎన్‌టీఎస్‌ఓ పరీక్షకు 314మంది ప్రతిభ కనబర్చి సత్తా చూపారన్నారు. డీజీఎం చేతన్ మాదూర్, కో ఆర్డినేటర్ కృష్ణారావు, ప్రిన్సిపాళ్లు టీఎల్ఎన్ శర్మ, రాజ్‌కుమార్, జోషి, ఏడుకొండలు, వైస్ ప్రిన్సిపాళ్లు రామకృష్ణారెడ్డి, సురేష్, ఐపీఎల్ ఇన్‌చార్జ్ రాజశేఖర్‌రెడ్డి, డీన్స్ కేవీఆర్ లక్ష్మీనారాయణ, నవీన్, రామారావు, ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ సునీతాదేవి మృతి



సునీతాదేవి(ఫైల్)

తిరుమలాయపాలెం/ఖమ్మం సహకారనగర్: మండలంలోని బచ్చోడు మాజీ సర్పంచ్ రామసహాయం సునీతాదేవి(90) శనివారం అనారోగ్యంతో మృతిచెందారు. కాగా, ఆమె భర్త భువన సుందర్‌రెడ్డి మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు హయాంలో జెడ్పీ చైర్మన్‌గా పనిచేశారు. వీరి కుమారుడు అరవిందరెడ్డి న్యాయవాదిగా, కాంగ్రెస్ నాయకుడిగా కొనసాగుతున్నారు. అలాగే, ముగ్గురు కుమార్తెల్లో ఒకరైన పార్వతీరెడ్డి ఖమ్మంలోని హార్వెస్ట్ విద్యాసంస్థల ప్రిన్సిపాల్‌గా ఉన్నారు. ఈమేరకు హార్వెస్ట్ విద్యాసంస్థల కరస్పాండెంట్ రవిమారుత్, ఉపాధ్యాయులు, సిబ్బందితో పాటు జెడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్, ఎంపీపీ మంగీలాల్, సర్పంచ్ హరితారెడ్డి, నాయకులు తుంబూరి దయాకర్‌రెడ్డి, నూకల నరేష్‌రెడ్డి, రామసహాయం నరేష్‌రెడ్డి, చావా శివరామకృష్ణ, పాప్యానాయక్ తదితరులు సునీతాదేవి మృతదేహం వద్ద నివాళులర్పించారు. అలాగే, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ వారి కుటుంబీకులను ఫోన్‌లో పరామర్శించారు.

ఐఎన్‌టీయూసీ కమిటీ ఎన్నిక

ఖమ్మంవన్‌టౌన్: ఐఎన్‌టీయూసీ ఆటో వర్కర్స్ యూనియన్ న్యూ బస్టాండ్ అడ్డా 2 కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కె.రంగారెడ్డి, ఉపాధ్యక్షుడిగా పి.నవీన్‌లతో పాటు 12 మంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో విప్లవ్ తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికైన నూతన కమిటీ

సమస్యల పరిష్కారంలో ముందంజ

కామేపల్లి: ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కరించడంలో పీఆర్‌టీయూ ముందుంటుందని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. శనివారం ఇల్లెందులో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల పీఆర్‌టీయూ సంఘం డైరీ, క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబుయాదవ్, మండలాధ్యక్ష, కార్యదర్శులు గుడిపూడి శ్రీనివాసరావు, రాములు, నాయకులు నాగిరెడ్డి, వెంకన్న, శశికళాధర్ పాల్గొన్నారు.

యూటీఎఫ్ క్యాలెండర్..

అదేవిధంగా మండలంలోని ఎంజేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్‌ని హెచ్‌ఎం శైలకుమారి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు పట్టికొండ శ్రీనివాసరావు, వెంకటేష్, నల్లమోతు శ్రీనివాస్, వెంకన్న, విజయశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

నేలకొండపల్లి: తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం మండల విద్యాశాఖాధికారి బి.రాములు క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు ఎస్‌కె.నవాబ్‌సాహెబ్, ప్రధాన కార్యదర్శి గోవిందరావు, గురవయ్య, శ్రీనివాసరావు, అజయ్, కోటేశ్వరరావు, సత్యనారాయణ, కవిత, రాజ్యలక్ష్మి, మంగమ్మ, పార్వతి, శ్రీదేవి, ఫణి, రాజకుమారి పాల్గొన్నారు.



కామేపల్లి: క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కనకయ్య



నేలకొండపల్లిలో..

సంక్షేమ పథకాలపై అవగాహన



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న శ్రీధర్‌రెడ్డి, తదితరులు

కూసుమంచి: కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు గ్రామస్థాయి వరకు తీసుకెళ్లి, పథకాలను సద్వినియోగం చేసుకునేలా చేసేందుకే వికసిత్ భారత్ సంకల్ప యాత్రను నిర్వహిస్తున్నట్లు కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు శనివారం మండలంలోని గైగోళ్లపల్లి గ్రామంలో వికసిత్ భారత్ అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. పీఎం విశ్వకర్మ యోజన, ఆయుష్మాన్ భారత్, ఉజ్వల యోజన, సుకన్య సమృద్ధి యోజన లాంటి పథకాలు పేద వారి కోసం రూపకల్పన చేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్యాంసుందర్ రెడ్డి, నాయకులు మల్లారెడ్డి, విజయారెడ్డి, పలు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఓటుహక్కు నమోదు చేసుకోవాలి

తిరుమలాయపాలెం: ఖమ్మం, వరంగల్, నల్లగొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకు డిగ్రీ, డిప్లమా పూర్తి చేసిన యువతీ, యువకులు ఓటుహక్కుని నమోదు చేసుకోవాలని తహసీల్దార్ రామ్‌ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో పట్టభద్రుల ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్న వారు కూడా ఓటు హక్కు నమోదు చేసుకోవాల్సిందేనని తెలిపారు.

బీరువా వితరణ



బీరువా అందజేస్తున్న దాత

ఖమ్మంవన్‌టౌన్: నగరంలోని 21వ డివిజన్ ద్వారకానగర్ సెక్టార్ పాకబండ బజార్ అంగన్‌వాడీ సెంటర్‌కు శనివారం నరేష్, సౌమ్యలు ఐరన్ బీరువా వితరణ చేశారు. సీడీపీఓ కవిత, సూపర్‌వైజర్ సునీత, అంగన్‌వాడీ టీచర్ అరుణ, బేగం, ఉపేంద్రమ్మ, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రమాదమని తెలిసినా పట్టించుకోరా..?



ప్రమాదకరంగా ఉన్న ఆర్‌యూబీ గుంత




పూర్తికాని ఆర్‌యూబీ నిర్మాణం

- ఆర్‌యూబీ కోసం తవ్వి వదిలేసిన గుంత
- రక్షణ లేకపోవడంతో ప్రమాదాలు

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలోని 16వ డివిజన్ ధంసలాపురం అగ్రహారం రైల్వేగేట్ వద్ద రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం(ఆర్‌యూబీ) చేపట్టేందుకు 2021లో శంకుస్థాపన చేశారు. 2022లో అధికారులు పనులను ప్రారంభించి ఒక వైపు అండర్ పాస్ కోసం గుంతను తవ్వారు. రైల్వేగేటుకు దగ్గరగా ఈ గుంతను తవ్వి వదిలేయడంతో ప్రమాదకరంగా ఉంది. గుంతకు రక్షణగా చుట్టు గోడ కట్టకుండా వదిలేయడం, గుంతలో మురుగునీరు చేరి దుర్వాసన వస్తుండడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. స్థానిక ప్రజాప్రతినిధి, అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శిస్తున్నారు. మనుషుల ప్రాణాలు పోతేనే రక్షణ చర్యలు చేపడతారా అని ప్రశ్నిస్తున్నారు.

గోటి తలంబ్రాల వడ్లకు పూజలు



పూజలు చేస్తున్న అర్చకులు, సమితి సభ్యులు

ఖమ్మంగాంధీచౌక్: శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కల్యాణం కోసం కోటి తలంబ్రాలకు సమీకరించిన వడ్లకు శ్రీ లక్ష్మీ బాలాజీ సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఖమ్మం నుంచి సేవా సమితి ప్రతినిధి బృందం తలంబ్రాల వడ్లతో బయలుదేరి పాల్వంచలోని పెద్దమ్మ తల్లి ఆలయాన్ని దర్శించుకొని, అక్కడ నుంచి భద్రాచలం శ్రీ సీతారామచంద్ర ఆలయానికి చేరుకుంది. సేవా సమితి అధ్యక్షురాలు వడ్డే లక్ష్మీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సేవా సమితి ప్రతినిధులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.